## గోల్కొండ లో నేడు చివరి పూజ

మెహిదీపట్నం ఆగస్టు 3 : తెలంగాణ ఆషాఢ మాసం బోనాలు ఆదివారంతో ముగుస్తాయి. జూలై 7 వ తేదీన గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో మొదటి పూజతో ప్రారంభమమైన ఆషాఢ బోనాలు ఆదివారం గోల్కొండలో జరిగే చివరి పూజతో పూర్తి అవుతాయి. ఆదివారం చివరి పూజ సందర్భంగా అమ్మవారికి అలంకరణలు చేసి అభిషేకాలు, అర్చనలను నిర్వహిస్తారని, అనంతరం బలి గంప, గావు కార్యక్రమాలు జరుగుతాయని బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్ తెలిపారు. రాత్రి జరిగే కుంభ హారతిలో ఆషాఢ మాసం బోనాలు పూర్తి అవుతాయని తెలిపారు.

## నేడు సొసైటీ డైరెక్టర్లుగా బాధ్యతలు

నాంపల్లి కోర్టులు, అగస్టు 3 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, సిటీ సివిల్ కోర్టులతో పాటు నాంపల్లి కోర్టుల న్యాయవాదుల పరస్పర సహకార సంఘం (సొసైటీ) డైరెక్టర్లుగా ఎన్నికైన వారు ఆదివారం బాధ్యతలు చేపట్టనున్నారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలోనాంపల్లి కోర్టు నుంచి డైరెక్టర్‌గా ఎన్నికైన రవీందర్‌రెడ్డితో పాటు మిగతా డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించనున్నట్లు నాంపల్లి కోర్టుల డైరెక్టర్ చింతలక్రిష్ణ తెలిపారు.

## నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసింది


ముఠా జయ సింహ

చిక్కడపల్లి, ఆగస్టు 3 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగ ఖాళీల గురించి లేక పోవడం దారుణం అని బీఆర్ఎస్ యువ జన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. నిరుద్యోగుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్పష్టమైందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ చిక్కడపల్లి లైబ్రరీ దగ్గర నిరుద్యోగులతో మాట్లాడి నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చినా అమలు చేయడం లేదని ఆరోపించారు. అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తామన్నారు కానీ ఇప్పటీ వరకు ఒక్క జాబ్ కూడా ఇవ్వలేదన్నారు. పోస్టులు లేకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులను మరో సారి మోసం చేశారని అన్నారు.

## హెచ్‌సీఏ డివిజన్ లీగ్ పోటీల్లో మానవ్‌సింగ్ సత్తా



అంబర్‌పేట, ఆగస్టు 3 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఏ2 డివిజన్ రెండు రోజుల క్రికెట్ లీగ్‌లో అంబర్‌పేటకు చెందిన మానవ్‌సింగ్ ఆరు వికెట్లు తీసి సత్తా చాటాడు. గెలక్సీ సీసీ వర్సెస్ కోసరాజు సీసీ టీమ్‌ల మధ్య జరిగిన ఈ పోటీలో గెలక్సీ సీసీ 232 పగులతో విజయం సాధించింది. ఈ టీమ్ తరపున బౌలింగ్ చేసిన మానవ్‌సింగ్ ఆరు వికెట్లు తీశాడు.

# బస్సుల సంఖ్య పెంచాలి



మెహిదీపట్నం బస్‌స్టాపులో సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

మెహిదీపట్నం, ఆగస్టు 3: బస్సుల సంఖ్యను పెంచాలని మెహిదీపట్నంలో శనివారం సీపీఎం పార్టీ నాంపల్లి నియోజకవర్గం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్రంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు చర్య లు తీసుకోవాలని రాష్ట్ర నాయకులు, నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు స్కీం పెట్టింది, కానీ బస్సుల సంఖ్యను పెంచలేదన్నారు. జనాభాకు అనుగుణంగా బస్సులను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా మెహిదీపట్నం బస్టాప్‌లో ప్రయాణికుల నుంచి సంతకాలను సేకరించారు. నాంపల్లి జోన్ కన్వీనర్ మల్లేశ్, నాయకులు అజయ్‌బాబు, వెంకటస్వామి, హర్షత్ పాల్గొన్నారు.

**అంబర్‌పేట :** సీపీఎం పార్టీ అంబర్‌పేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తూ అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తాలో కరపత్రాలు పంచుతూ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నగర కర్యదర్శి వర్గ సభ్యుడు మహేందర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రావాణా వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. వెంటనే సిటీ బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ అంబర్‌పేట జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు పాల్గొన్నారు.


ఛే నంబర్ బస్‌స్టాపులో సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తాం : మెట్టు సాయికుమార్



మెట్టు సాయికుమార్‌ను కలిసి సన్మానించిన నిజామాబాద్ జిల్లా మత్స్యకార సంఘాల ప్రతినిధులు

అబిడ్స్, ఆగస్టు 3 : రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఫిషరీస్ కా ర్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మత్స్యకార సంఘాల ప్రతినిధులు శాంతినగర్‌లోని మత్స్యభవన్‌లో చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల వారీగా ఉన్న సొసైటీల సమస్యలపై అధికారులతో చర్చించి సమస్యలు తెలుసుకున్నారు. మత్స్యకార సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యాదవుల వెబ్‌సైట్ ప్రారంభం

కాచిగూడ,ఆగస్టు 3: గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ysgh.in వెబ్‌సైట్‌ను శనివారం గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం చైర్మన్ చిట్టబోయిన నందకిశోర్‌యాదవ్, సంఘం ప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నందకిశోర్ యాదవ్ మాట్లాడుతూ ఈ వెబ్‌సైట్‌ను యాదవ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



గోల్నాక డివిజన్‌కు చెందిన సత్యనారాయణ అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఈయనకు మాజీ మంత్రి హరీశ్‌రావు సిఫారసుతో సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ..38వేల విలువగల చెక్కును శనివారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశాడు.

– గోల్నాక, ఆగస్టు 3

## 'స్వచ్ఛదనం-పచ్చదనం' విజయవంతం చేయండి


అధికారులతో సమావేశమైన డీసీ మారుతీ దివాకర్

అంబర్‌పేట, ఆగస్టు 3 : ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీదివాకర్ చెప్పారు. పారిశుధ్య సక్రమ నిర్వహణ, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. అన్ని విభాగాల అధికారులతో కలిసి బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేయడం, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఒక్కో రోజు ఒక్కో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డీసీ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత


లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 3 : సీఎంఆర్ఎఫ్‌ను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. శనివారం గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాంగనగర్ డివిజన్‌కు చెందిన 24 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ 8 లక్షల 46 వేల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్‌ముదిరాజ్, కేశవపురం అరుణ్, ముదిగొండ మురళి, రమేశ్ రెడ్డి, సుధాకర్‌గుప్తా, కల్యాణ్‌నాయక్, శివకుమార్ యాదవ్, మున్నా, వెంకటేశ్, శ్రీకాంత్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సృష్టికర్తలు



వ్యవస్థాపక వేడుకల్లో పాల్గొన్న ఎన్‌వీఎన్ రెడ్డి, శ్రీకిషన్ బద్రుక తదితరులు

కాచిగూడ,ఆగస్టు 3: ఉపాధ్యాయులు విద్యార్థులను దేశ నాయకులు, సృష్టి కర్తలుగా తీర్చిదిద్దుతారని హైదరాబాద్ మెట్రో రైల్వే, ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎన్ రెడ్డి అన్నారు. సేత్ గాన్సీరామ్ గోపికృష్ణ బద్రుక ఎడ్యుకేషనల్ సొసైటీ 75వ వ్యవస్థాపక వేడుకలు కాచిగూడలోని బద్రుక కళాశాల అడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్‌వీఎన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విలువతో కూడిన విద్యను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కళాశాలలో సెక్రటరీ శ్రీకిషన్ బద్రుక, చైర్మన్ లక్ష్మీనివాస్ శర్మ,పూర్వ విద్యార్థి విఖార్ ఏ.ఖురైషి,రవి బద్రుక, రాజేంద్ర బద్రుక, డైరెక్టర్ జనరల్ అభిరామ్‌కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



ఇమ్లియాబాగ్ అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూపర్‌వైజర్ పి కవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, తల్లులు, బస్తీ సభ్యులు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

–అబిడ్స్, ఆగస్టు 3

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FAMILY COURT JUDGE, INTEGRATED FAMILY COURTS, KALPATARU AT HYDERABAD**
**OP.NO: 709 OF 2023**
**BETWEEN:**
G.RANI ...Petitioner
AND
G.SURESH YADAV ...Respondent
To
**G.SURESH YADAV,** S/o. G.Mallaiah Yadav, Aged about 45 years, Occ.: Not known, R/o. 9-5-75, Ibrahim Bagh, Golconda, Hyderabad, T.S.
**...Respondent**
IT IS INFORM TO THE RESPONDENT i.e., G.SURESH YADAV that the above named Petitioner have filed a petition for Dissolution of Marriage and the same is stand posted to 08-08-2024 for your appearance at 10.30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.
// By order of the Hon'ble Court //
**Sd/- P.RICHITHA,**
**T. CHANDRIKA,** Advocates
Office at 18-3-401/5, Batji Nagar, Kandikal Gate, Huppuguda, Hyderabad, T.S.,
**Cell No. 9063060285.**

**గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జ్, జడ్చర్ల.**
**OS No.74 of 2022**
Batween:
బీబీ భర్త కీ॥శే॥ మహ్మద్ యూసుఫ్, వయస్సు: 50 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము: 18-8-225/8, హబీబ్‌నగర్, హైదరాబాద్. ... వాది
మరియు
1) జహంగీర్ బీ భర్త కీ॥శే॥ బాబుజానీ, వయస్సు 55 సం॥లు,
2) జహంగీర్ బాబా తండ్రి కీ॥శే॥ బాబుజానీ, వయస్సు: 35 సం॥లు,
3) మహ్మద్ పాషా తండ్రి కీ॥శే॥ బాబుజానీ, వయస్సు: 32 సం॥లు, అందరి నివాసం ఇంటి నెం. 8-15-37/A2, నైస్ హోటల్ దగ్గర, వట్టపల్లి, శాస్త్రీపురం, చాంద్రయన్ గుట్ట, హైదరాబాద్.
... ప్రతివాదులు
పైన తెలిపిన వాది మీపై (ప్రతివాదులపై) భాగపరిష్కారము కొసము గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జి, జడ్చర్ల గారి వద్ద భాగపరిష్కార దావా వేసినారు. ఇట్టి కేసును గౌరవనీయ కోర్టువారు ప్రతి వాదుల హాజరు కోసము తేది: 08-08-2024, వాయిదా వేసినారు. కాబట్టి పైన తెలిపిన తేది: 08-08-2024 నాడు ఉదయం గం.10-00 ని॥లకు మీరు వ్యక్తిగతంగా కానీ మీ తరపున న్యాయవాది కాని తప్పని సరిగా గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జ్ జడ్చర్ల గారి వద్ద హాజరు కాగలరు. లేనిచో గౌరవనీయ కోర్టు వారు తదుపరి ప్రొసిడింగ్స్ తీసుకోగలరు.
" గౌరవనీయ కోర్టు వారి అనుమతితో "
తేది: 04-08-2024
స్థలం: హైదరాబాద్.
**ఆశీల్ మురళీ కృష్ణా రావు**
నాయ్యవాది
జడ్చర్ల. Cell: 6305653741

**IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
O.S.NO. 2776 OF 2024
BETWEEN:
1. Sri. V. Sivarama Prasad, Son of V. Subba Rao, aged about 66 years, Occupation: Business, Resident of Vaishnavi Enclave, Road No.10, Block-B, Flat No.501, Panchavathi Colony, Manikonda, Ranga Reddy District, Telangana State.
2. Sri. V.Subba Rao, Son of Sri. V. Sivarama Prasad, aged about 40 years, Occupation: Business, Resident of Vaishnavi Enclave, Road No.10, Block-B, Flat No.501, Panchavathi Colony, Manikonda, Ranga Reddy District, Telangana State.
3. Sri. V.Raghavaiah, Son of Sri. V. Sivarama Prasad, aged about 38 years, Occupation: Business, Resident of #36, Near Oasis Breeze, AECS Layout, Kundanhalli, Bengaluru North, Karnataka State. ... PLAINTIFFS
VERSUS
1. The Tahsildar, Amberpet, Hyd-500013.
2. All concerned / Public at large.
... DEFENDANTS
Whereas the above suit is filed by the Plaintiffs seeking to declare them as the legal heirs of late Smt. Velidhi Padmavathi, Wife of Sri. V. Sivarama Prasad who resided at H.No. H.No.2-2-7/l/l, Sivam Road, Amberpet, Hyderabad. Whereas the 24th day of September 2024 has been fixed for appearance of any person having objection in that regard. Notice is hereby given that all concerned shall appear before the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court at Hyderabad on the said date at 10:30 AM and submit their objections if any, failing which, the above suit will be heard and decided in their absence.
By Order of the Hon'ble Court.
**M/S. P.V. NARASIMHA RAO,** Advocates
COUNSEL FOR PETITIONERS
Flat No.219, 2nd Floor, Kubera Towers, Narayanguda, Hyderabad-500029
#219, Kubera Towers, Narayanguda, Hyderabad - 500 029 Mobile: 9392464292,
email: cvsssarma@gmail.com
Date: 04.08.2024

## భార్యాభర్తలకు పురస్కారాలు ప్రదానం


పురస్కారాలను ప్రదానం చేస్తున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

ముషీరాబాద్, ఆగస్టు 3: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వివిధ వర్గాలకు చెందిన భార్యాభర్తలకు స్మారక పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు భార్యాభర్తలకు పురస్కారాన్ని అందజేశారు. శ్రావణ్‌స్వామి, భార్గవి, రామరాజు, శ్రీనివాసు, రాజశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, లంకా లక్ష్మీనారాయణ,ఉమర్‌ఖాన్, లోకం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణపై అవగాహన..



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రవీందర్‌నాయక్

చార్మినార్,ఆగస్టు 3 : విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. శనివారం చార్మినార్ పత్తర్ గట్టి పటేల్ మార్కెట్‌లోని అగర్వాల్ శిక్ష సమితి పాఠశాలలో విద్యార్థులకు దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దోమలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె. వెంకటితో పాటు ఉపాధ్యాయులు, ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు రవీంద్రభారతిలో పురస్కారాల ప్రదానోత్సవం

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 3 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తిరుమల చారిటబుల్ ట్రస్ట్, సాధన సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఈ నెల 5న సాయంత్రం 6గంటలకు రవీంద్రభారతిలో పురస్కారాల ప్రదానోత్సవం ఉంటుందని నిర్వాహకులు సాధన నరసింహాచార్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహోపాధ్యాయులు కేవీ రాఘవాచార్యులు స్మారక పండిత పురస్కారాన్ని ప్రముఖ సంస్కృత పండితులు డాక్టర్ పెరంబుదూరు శ్రీరంగాచార్యకు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కేవీ రమణాచార్య స్ఫూర్తి పురస్కారాన్ని విద్యావేత్త భాష్యం శ్రావణకుమార్‌కు ప్రదానం చేయనున్నట్లు నరసింహాచార్య తెలిపారు.

## సీసీ కెమెరాలతో భద్రత పటిష్టం : ఇన్‌స్పెక్టర్ రాములు



సీసీ కెమెరాల వల్ల నేరస్తులను ఆధారాలతో సహా పట్టుకొని శిక్షించవచ్చని టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ ఏ. రాములు అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యాపారులతో శనివారం తన కార్యాలయంలో ఎస్ఐలు అమ్జద్ షరీఫ్, అంబేడ్కర్‌లతో కలిసి సమావేశం నిర్వహించి వారికి సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

– కార్వాన్, ఆగస్టు 3

## పిల్లలను ప్రోత్సహిస్తే ..అద్భుతాలు సృష్టిస్తారు

చిక్కడపల్లి, ఆగస్టు 3 : పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ప్రముఖ సైకాలజిస్టు మల్లేశ్ అన్నారు. చాలెంజ్‌లను ఎదుర్కొనే ధైర్యా న్ని కూడా పిల్లలకు ఇవ్వాలని ఆయన సూ చించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెయింట్ ఆడమ్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రావణ్‌కుమార్, విద్యావేత్త కడియాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సుందరకాండ నృత్య ప్రదర్శన

కాచిగూడ,ఆగస్టు 3: కర్ణాటక నాట్య రంగ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముంబై సుప్రసిద్ధ నృత్య విద్యా నిలయ బృందం చేత సుందరకాండ నృత్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు కర్ణాటక నాట్య రంగ అధ్యక్షుడు మంజా కృష్ణమూర్తి,చీఫ్ లైజన్ అధికారి విఠల్‌జోషి తెలిపారు.

## కాచిగూడ జూనియర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా చిరంజీవి

కాచిగూడ, ఆగస్టు 3: కాచిగూడ జూనియర్ ప్రభుత్వ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ చిరంజీవి శనివారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ప్రిన్సిపాల్‌ను సీనియర్ లెక్చరర్స్ వి.ప్రసాద్‌రావు, గీత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, రామ్మోహన్, సిబ్బంది సన్మానించారు.

## నేడు భారత రాజ్యాంగం గ్రంథావిష్కరణ

సుల్తాన్‌బజార్,ఆగస్టు 3 : చట్ట సభల్లో మాజీ రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందర్ గౌడ్ రూపొందించిన భారత రాజ్యాంగం( సంక్షిప్తం) గ్రంథావిష్కరణ ఆదివారం బీసీ సాధికారత భవన్‌లో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు బీసీసీఈ పబ్లికేషన్స్ ఇన్‌చార్జి, కవి, సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 4న హనుమాన్ టెక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో తెలంగాణ హైకోర్టు జడ్జి చేతుల మీదుగా గ్రంథావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ యూనివర్సిటీ ఆచార్యులు ఐ తిరుమలి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ బీఎస్ రాములు, బహుజన ఫ్రంట్ నేత నల్లా సూర్య ప్రకాశ్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ డి. నాగమ్మ పూలే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ తదితరులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

## మహిళకు తీవ్ర గాయాలు

కాచిగూడ,ఆగస్టు 3: ఓ మహిళ రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలయ్యాయి.కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన ప్రకారం గుర్తు తెలియని ఓ మహిళ శనివారం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-2లో రైలు దిగుతుండగా జారి కిందపడింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆ మహిళను చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న దివ్యాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు

ముషీరాబాద్, ఆగస్టు 3: అసెంబ్లీలో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇండియాలో ఆంగ్లోఇండియన్స్‌కు ప్రాతినిధ్య కల్పిస్తున్నప్పుడు ఇక్కడే పట్టిన దివ్యాంగులకు ఎందుకు రిజర్వేషన్ కల్పించడం లేదని ప్రశ్నించారు. పిన్నమనేని సాయిబాబా మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కుల కోసం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఫిలిం చాంబర్ కార్యదర్శి ముత్యాల రామదాసు, శ్రీనివాస్, వెంకటేశ్, లక్ష్మి, శంకర్, శ్రీనివాస్, గోవింద్ పాల్గొన్నారు.

## పురస్కారాల ప్రదానం..మంచి సంప్రదాయం



సాహితీవేత్తలను పురస్కారాలతో సత్కరించడం మంచి సంప్రదాయమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. శాంతా – వసంతా ట్రస్టు 2024కు గాను సాహితీ పురస్కారాలను ప్రముఖ రచయిత, కాలమిస్ట్ ఎంఎస్ ప్రసాద్‌కు డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం, ప్రముఖ అన్నమయ్య సాహితీ పరిశోధకులు గంధం బసవ శంకరరావుకు కోడూరు వెంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న పురస్కారాన్ని ఆబిడ్స్ తిలక్ రోడ్డులో గల తెలంగాణ సారస్వత పరిషత్ హాలులో శనివారం ప్రదానం చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరగిన కార్యక్రమంలో పురస్కార గ్రహీతలకు ఒక్కొక్కరికీ లక్ష రూపాయల నగదు, శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు.

– తెలుగు యూనివర్సిటీ

## ఎస్సీలకు బడ్జెట్ కేటాయించాలి

కాచిగూడ,ఆగస్టు 3: కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం నగర బీజేపీ కార్యాలయంలో శనివారం జరిగింది.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. ఎస్సీ బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ఈ నెల 5,6,7 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కాంతికిరణ్, శంకర్,మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోగి సహాయకులకు అన్నదానం



ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన వద్ద పేద రోగి సహాయకులకు టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ శనివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు,కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బి శంకర్,హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్

## ఉప కులగణన చేపట్టాకే..

సుల్తాన్ బజార్, ఆగస్టు 3: దళిత సామాజిక వర్గం ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామమని ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి అన్నారు. ఈ మేరకు హనుమాన్ టేక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 20 కుల సంఘాలతో కలిసి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దళితుల్లో కుల గణన చేపట్టిన అనంతరమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణలో ఉప కులాల వాటా ఎంతో స్పష్టం చేయాలన్నారు. దళితుల 59 కులాలలో మాల, మాదిగలను మాత్రమే పరిగణిస్తున్న ప్రభుత్వం 57 ఉప కులాలలను పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో ఉప కులాల పోరాట సమితి నాయకులు బుచ్చన్న గోసంగి, చంద్రగిరి సత్యనారాయణ, జాడి ముసలయ్య, నాగయ్య స్వామి, పెద్దయ్య మదాని తదితరులు పాల్గొన్నారు.

## రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 3: వివిధ లా కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్ కోర్సుల ఆరో సెమిస్టర్ రెగ్యులర్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ కోర్సుల పదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. మెమోలను ఈనెల 10 తరువాత తీసుకోవాలని సూచించారు. రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, ఈ నెల 17లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 31వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.